# కాలమే తీర్పు చెప్పాలి

## ఎస్. ఆర్. శేషుబాబు

నాగేశ్వరరావు చనిపోయాడు"

నాగేశ్వరరావు హత్య చేయబడ్డాడు.

"నాగేశ్వరరావు ఆత్మహత్య చేసుకొన్నాడు" ప్రక్కింటి మేడ మీద అందాల రాసిని గురించి ఆలోచిస్తూ సంధ్యా సమయాన్నంతా, శ్రద్ధాగా గడుపుతున్న ఆచారికి పై మూడు వాక్యాలు వినబడటం లేదు. పిలిచి, పిలిచి విసిగిపోయిన మధు గట్టిగా-

ఒరే ఆచారీ, నీ ప్రేమమూర్తి సావిత్రి వచ్చిందిరా" అన్నాడు.

అంతే! ఒక్క గంతువేసి "నిజంగా సావిత్రి వచ్చిందా ఒరేమధూ నీకాళ్ళు పట్టుకుంటాను. సావిత్రిని చూసి చరా "సావిత్రీ... సావిత్రీ" అంటూ బయటకెళ్ళబోయాడు మధ్యలోనే అడ్డుపడి ఒరే ప్రేమ పక్షీ ఇప్పటికి ఈ లోకంలోకి వచ్చావన్నమాట. నాయనా ఆచారీ, తమరి విషాద వార్త విన్నారా తమరెందుకింటారులే రోజంతా హృదయరాణి ఆ సావిత్రీ నామ స్మరణే సరిపోయె,

"సరేలేవోయ్ వెధవా, ముందు ఆ విషాద వార్త ఏమటో కాస్త చెప్పి చావు!

ఎంతమాట, ఎంతమాట మిగిలిన మనిద్దరిలో నన్నుకూడ చంపి ఇక ఒంటరిగా వుందామనేగదా నీ ఆలోచన ఒరే ఆచారీ నీ వెంత ఆస్థిపరుడవైనా మిత్రులంటే ఇంత చిన్నచూపు తగదురా నీకు!

ఏమిట్రా నీ వంటున్నది. మిగిలిన మన మిద్దరమంటున్నావ్, నాగేశ్వరరావు కేమైంది చంపక త్వరగా చెప్పు

చెప్తాను, చెప్పాలనేకదా, ఇంత దూరం ఎండకోపడి వచ్చింది, ముందు కొంచెం మంచినీళ్ళిచ్చి పుణ్యం కట్టుకోరాబాబూ, గొంతెండుకు పోతుంది

ఆచారి ఒక్క గంతులో మంచి నీళ్ళుతెచ్చి అసలు విషయం వినటానికి సిద్ధంగా వున్నాడు

ఒరే ఆచారీ, అసలీ విషయం ఎలా చెప్పాలో తెలియటం లేదురా, నా బొంద తెలియకపోవట మేమిటి? అసలు మాటలు రావటం లేదురా! ఆచారీ, మన మిత్రత్రయం నుండి శాశ్వతంగా నాగేశ్వరరావు దూరమయ్యాడు.

మధు ఏంచెప్తున్నాడో కూడ ఆచారికి అర్థం కావటం లేదు నాగేశ్వరరావు శాశ్వతంగా దూరమయ్యాడు అన్న మధుమాటలే చెవుల్లో గింగురుమంటున్నాయి ఆలోచనలు ఒక్కసారిగా క్షణం క్రితం దూరమైన నాగేశ్వరరావు చుట్టూ తిరగడం మొదలయినాయి

నాగేశ్వరరావు, అంటే మిత్రత్రయంలో ప్రథముడు. ఆకర్షణ అనే పేరుకు మారుపేరు. అందానికి తగినట్టుగా బాగా వున్నకుటుంబంలో పుట్టాడు ఈ మాయ ప్రపంచంలో పదిమందికీ పదేపదే చెప్పనేలా జీవితం సాగించాలంటే ముఖ్యంగా మనిషికి కావలసింది పై రెండూను అంటే అందం, డబ్బు వీటికితోడు మంచితనం వుంటే ఇక చెప్పక్కర్లేదు.

నాగేశ్వరరావు వసంతను ప్రేమించాడు మామూలుగా, కాదు, గాఢంగా ప్రేమించాడు ప్రేమంటే కేవలం వినోదం కాదుగా, ఆమెను మనస్ఫూర్తిగా ప్రేమించాడు పెళ్ళి చేసికోవాలని కూడ నిశ్చయం చేసుకొన్నాము అయితే వచ్చిన ఇబ్బందల్లా వసంత అంతస్తుగురించే

వసంత ఒక సామాన్యపు కుటుంబంలో పుట్టింది ప్రేమింపబడే ధనవంతులు పేదవారు అనేభేదం వుండదు. వుండకూడదు. పేదవారి హృదయాల్లో ప్రేమ వేరు వేరుగా వుండుందని అంచనా వేయడం అసమంజసమే అవుతుంది. పవిత్రప్రేమను ఎప్పుడూ, స్థిరంగానే ఉంటుంది కాని కాలమాన పరిస్థితులను బట్టి. మనుష్యుల మనఃస్థితిని బట్టి ప్రేమయొక్క నిర్వచనాలు వివిధాలుగా వుండొచ్చు అయితే ధనవంతులు చూపే ఆప్యాయత. ప్రేమకు వెనుక వారి అంతస్తు ద్యోతక మవుతుంది. కాని పేద వారిలో నిజమైన ఆప్యాయతలే వుంటాయనడంలో సందేహ ముండదు

అంతస్థు లోనే గాదు ప్రతిచిన్నవిషయంలోను అనాదినుండి ఇద్దరికీ తేడా వుంటూనేవుంది అసూయ ద్వేషం, వున్నం వరకూ గొప్ప పేదల భావం

నశించదు శించబోము వనిషి ఆశ నిరాశల మధ్యే జీవించగలడు నాగేశ్వర రరావు కూడ అదే ఆశతోనే, తన రెస్పటికైనా సమ్మతిస్తారనే నమ్మకంతో, పేదరాలైన వసంతను గాఢంగా ప్రేమించాడు. అసలు వసంతకేం తక్కువని! అందమా! ఈ నాటి స్త్రీలలో కోటికి ఒకరైనా వసంతలాంటి ముఖ వర్చస్సు కల్గినవుండారా అన్నట్లున్న ఆమె సుకుమారత్వం, వాక్ చాతుర్యం కట్టూ, బొట్టూ ఇలా ప్రతి విషయంలోనూ పోటిపోసిన అందాల రాసి వసంత అలాంటి అందాలరాసిని, అందాల సుందరుడు నాగేశ్వరరావు ప్రేమించడంలో వింతేముంటుంది.

ఇక ఆమె విషయం విడిగా తీసి కొంటే మనిషి ఆశ. నిరాశల మధ్యనే జీవిస్తాడనే విషయాన్ని నిస్సంకోచంగా ఖండి చగలదు వున్నవాళ్ళంటే ఆమె కున్న గౌరవభావంగురించిచెప్పాలంటే అమె నిజంగా నాగేశ్వరరావును ప్రేమించటానికి భయపడిందనే చెప్పాలి. ఆమెకు జీవితంలో ఏదో లాభి-చాలి అనే ఆశ నేదిలేదు,

ఆమె తన కుటుంబంలో ఏకైక పుత్రిక కాదు. వాళ్ళ కుటుంబ సభ్యులలో ఏడవది. అమెనుగూర్చి ప్రత్యేకంగా చెప్పాల్సినదికూడ అంతగా లేదు ఎందుకంటే లోకంలో అందరి అభాగ్యుల్లాతనూ పుట్టింది కనుక, అయితే ఆమెలో ఒక్క అంతస్తు తప్ప మిగిలిన విషయాలన్నిటిలో నాగేశ్వరరావుకి తగినదే.

భగవంతుడనే వాడు ఉన్నాడో లేడో యెవ్వరూ సరిగా చెపలేరిం ఏ వరకూను. కారణం ఎవ్వరూ ఆ భగవంతుని చూడలేదు కనుక అయినా ఎవరి నమ్మకాలు వాళ్ళకి కాని దేవుడున్నాడంటే, ఆమె వి... మాత్రం చాలా అపచారం చేసినట్లే అవుతుంది. తల్లిమన పిల్లలందరినీ సమానంగా ఎందుకు సృష్టించలేదు ఏమిటి నంగా చూస్తుంది. అలాగే భగవతుని బిడ్డలైన మానవులందరిని సమానంగా తారతమ్యం? ఎందుకీ వ్యత్యాసాలు. ఏల యీ అంతస్థులు? ఎంత ఆలోచించినా! సమాధానం రాలేదు

స్త్రీ పురుషులు ఒకరికొకరు ఎందుకు ఆకర్షించు కుంటున్నారు. ఇలా ఆకర్షించుకోవట లోని ముఖ్య కారణం ఏమిటి? పురుషుడు స్త్రీ అవసరం ఎందుకు కోరుకు టున్నది? అది వారివారి బలహీనతలా? ఏదిఏమైనా ఒకటి మాత్రం చెప్పక తప్పదు స్త్రీ పురుషుని మార్గగర్శి అందుకే నాగేశ్వరరావు ఏరికోరి అనుకూలమైన అందమైన వసంత తను జీవిత భాగస్వామినిగా ఎన్నికచేసి కొన్నాడు. అతని ఎన్నిక సరికాదని ఏ కొంచెం ప్రపపచజ్ఞానం వున్నవాడైనా సరే కాదనడు

కాలం గడిచి-ది? జీవితంలో అనేక మార్పులు జరిగాయి. నాగేశ్వరరావుని వసంతను వివాహం చేసుకోవాలన్నకోరిక మరింతతొందర చేసింది జీవితంలో అతను శాశ్వతమని నమ్మింది స్నేహం, ప్రేమ, విజ్ఞానం! ఈ మూడింటిని అతను వాంఛిస్తున్నాడు.

నాగేశ్వరరావు ధైర్యం చేశాడు. ఇన్నాళ్ళూ చాటున బతికినా. తని కచంటివాడు కాదని తనకూ లోకజ్ఞానం వున్నదని, తన భవిష్యత్తుగూర్చి కన్న కమ్మని స్వప్నాలకు ఒక రూపం తేవాలని వసంత విషయం చల్లగా అందించాడు తండ్రి పరంధామయ్య గారికి పరంధామయ్యగారు చండశాసనుడు. తన మాట మీదే ఇంట్లోని వాళ్ళంతా నడచుకోవాలన్నది ఆయన పట్టుదల. ఇంతవరకు అదే పట్టుదలతో కుటుంబాన్ని నడిపాడు, కాని ఈ నాడు,కులం గాని పిల్లను, అంతగా అంతస్తులేని కూలివాడి పిల్లను చేసుకుంటానని ధైర్యంగా చెప్పగల్గిన కొడుకు మీద మండి పడ్డాడు.

అసలు పరంధామయ్యగారు ఈ విషయంలో ఇంత మొండి పట్టు పట్టడానికి ఒక బలీయమైన కారణం లేకపోలేదు. ఇరవైఏ సంవత్సరాలక్రితం తన చెల్లెలు పార్వతమ్మ చనిపోతూ. కూతుర్ని తన ననకోడలిగా చేసుకొంటానని ప్రమాణం చేయించుకొంది ఆ కారణంగా పరంధామయ్యగారు ఈ విషయంలో ఇంత గట్టిపట్టుదలగా, వున్నారనటం కాదు గానీ, ఇక్కడ మరొక రహస్యం కూడ వుంది తనచెల్లెలి కూతురు శ్యామలను తనింటికోడలిగా చేసికోవాలంటే ఆమె తల్లిదండ్రులు మిగిల్చిపోయిన నాలుగు లక్షల ఆస్థి. పట్టణంలో వున్న రెండంతస్తుల బిల్డింగులు రెండు కూడ తమ స్వంత మవుతాయన్నది అతనినమ్మకం

శ్యామల విషయం. అంత అందగత్తె కాకపోయినా. ఆమె గోసి ఎదరనానికి ముగ్ధుడై మోహన్ ఆమెను కాతి... ... అతను తలుచుకొంటే ఇతరంగా అంతమైన వాళ్ళను తనచుట్టూ త్రిప్పుకోగలడు. కాని శ్యామల లాంటి స్త్రీ (అంటే డబ్బున్న స్త్రీ) ఇంకొగు దొరకదు కనుక ఆమెను గాఢంగా ప్రేమించాడనే చెప్పక తప్పదు

మోహన్‌లో అందంవుంది. అంత వుది వున్నంత మాత్రాన అతడు గొప్పవాడు మాత్రం కాలేడు కావాలని కూడ లేదు అతని మనస్తత్వం ఒకగకమైంది అంటే వున్నవారితో బాగా పరిచయం చేసికోటం, దాన్ని ఆసరాగా విధంగా వాళ్ళనుండి లాగాల్సినంత లాంటు అసలు మామూలు ...

[తరువాయి 17వ పుటలో

# కాలమే తీర్పు చెప్పాలి

(8వ పుట నుండి)

గానే పాపం అమాయకురాలు శ్యామల మోసపోయింది. మొదట్, మొదట ఆమెను బాగా ఆకర్షించాడు. అనగా అతనాకర్షించింది ఆమె అందాన్ని గాని, ఆడతనాన్ని గాని, కాదు కాని వీటిద్వారానే ఆమె డబ్బును బాగా ఆకర్షించాడు. మోహన్ మనసిచ్చి నాడని మోసపోయి తనకు తాను అర్పించుకొంది కానీ చివరకు ఓడిపోయింది శీలాన్నే కోల్పోయింది, ఈ విషయం పట్నంలోవుండి చదువు కుంటున్న నాగేశ్వరరావుకి తప్ప మరెవ్వరికి తెలియదు అయినా ఈ రహస్యాన్ని కప్పిపుచ్చి నాగేశ్వరరావుని చేసికోవాలని నిశ్చయించుకొని మెల్లగా ఈ విషయాన్ని పరంధామయ్యగారి చెవిన వేసింది పాపం అసలు రహస్యం ఆయనకేం తెలియదుగదా!

అందుకే నాగేశ్వరరావు తనకు తానుగా ఏరికోరి వసంతను జీవిత భాగస్వామినిగా నిర్ణయించుకొన్నాడు. మనసిచ్చిన వారికి హృదయము మివ్వటం చాలా తేలిక కాని మనసివ్వని శ్యామను భార్యగా వూహించలేక పోయాడు వసంతను మనసారా ప్రేమించాడు. ఆమెకు ఎట్టిపరిస్థితులలోనూ మోసం చేయలేడు. ఎంతమంది స్త్రీలతోనో అతనికి పరిచయమయింది అందులో అనేకమంది అందమైనవాళ్ళు అతను కోరితే క్షణంలో అతనివాంఛను తీర్చగల వాళ్ళు చాలా మంది వ్యాలో పడగలరు కాని ఎవరిచ్ఛా అతనికా కోరిక జనించలేదు. వాళ్ళు దాని పరిచయస్తులుగానే చూశాడు ఒక్క వసంత విషయంలో తప్ప.

మనస్ఫూర్తిగా ప్రేమించి ప్రేమింపబడి, ఆరాధించి ఆరాధింపబడిన స్త్రీని తప్ప ఇంకెవరినీ గౌరవించలేని నాగేశ్వరరావు తండ్రిసమక్షంలో చిత్తుగా ఓడిపోయాడు నీచంగా, అసహ్యంగా అవమానింపబడ్డాడు. అయినా అతను ఎవ్వర్నీ లక్ష్యపెట్టలేదు ధైర్యంగా ముందుకు సాగాడు.

ఆరోజు ఆదివారం! రాత్రి సరిగ్గా పన్నెండు గంటలు. చివరిసారిగా నిశ్చయాన్ని నెమరు వేసికొన్నాడు. మెల్లగా లేచాడు. లోకమంతా నిద్రాదేవి ఒడిలో హాయిగా నిద్రిస్తుంది చుట్టూ గాఢమైన చీకటి? అడుగులో అడుగు వేసికుంటూ వరండా దాటి రోడ్డెక్కాడు. గబాగబా నాలుగో మలుపు తిరిగి వసంత ఇంటిముందాగాడు. గుండె దడ దడ కొట్టుకుంటుంది. శ్వాస్వాధీనం తప్పేట్లున్నాయి. మెల్లగా తలుపు మీద చప్పుడు చేశాడు ఇంట్లో వసంత ఒక్కతేవుంది. భయపడుతూనే మెల్లగా తలుపు దగ్గరకొచ్చి ఏదో దృఢనిశ్చయం చేసికొన్నదానిలా తలుపు గడియ తీసింది. ఆశ్చర్యం. ఎదురుగా నాగేశ్వరరావు పట్టరాని ఆనందం, భయం, క్షణం పాటు ఇద్దరూ ఒకరినొకరు చూసుకుంటూ వుండిపోయారు, చివరిసారిగా గాఢంగా ఆమె పెదాలపై చుంబించాడు.

ఈ జీవితానికిదిచాలు వసంతా ఇంతకంటె, ప్రస్తుతం, ఈ క్షణం జీవితంలో ఇంకేది కోరుకోను. పద ఆలస్యం అవుతుంది. మన ప్లాన్ ప్రకారం పని జరిగిపోవాలి. ఇద్దరం ఒకటై ప్రేమించుకొన్నాం. ఒకటై జీవించాలనుకున్నాం, కాని మనమధ్య నిలచిపోయిన అశాస్త్ర గోడలు మనిద్దరినీ దూరం చేస్తున్నాయి."

అంటూ మెల్లగా జేబులోంచి "స్లీపింగ్ టాబ్లెట్స్" తీశాడు. ఇద్దరూ చెరిసగం మింగారు.

ఆచారి రెండు కళ్ళనుండి నీటిధారలు చెంపలుమీదుగా జారుతున్నాయ్. ఈ విచిత్రాన్ని చూడలేక చంద్రుడు మబ్బుల్లోకి జారిపోయాడు.

"ఇంకా ఎంతకాలం ఈ సంఘర్షణ? ఆస్తులు—అంతస్తులు: పేద, ధనిక వర్గాలతో అమాయకప్రాణాలెన్ని బలికావాలి? పవిత్ర ప్రేమికులెంత మంది బలికావాలి? మనస్సుల నర్థంచేసికొని బాసలు చేసికొన్న వారికి ఈ కాలం ఏం సమాధానమిస్తుంది ? దీని పరిష్కారం ఎవరు చేయాలి? కాలం కాదా? అవును వర్తమానకాలమే న్యాయనిర్ణేతగా వ్యవహరించాలి. ప్రేమికులకు కాలమే తీర్పు చెప్పాలి," అంటూ ఆచారి కళ్ళొత్తుకున్నాడు. వికలమైన మనస్సుతో మౌనంగా ఇద్దరూ లేచి అడుగులో అడుగు భారంగా వేసికొంటూ మేడ మెట్లు దిగారు.

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింట్ చేసి ఇవ్వబడును

ఉదయా ప్రింటర్స్

ఫోన్: 48178

సుల్తాన్ బజార్, హైదరాబాదు